# ప్రత్యేక శిక్షణ కేంద్రం
## (అభ్యసన దీపిక)

# సాంఘిక శాస్త్రం

(ప్రాథమికోన్నత స్థాయి)



# ప్రత్యేక శిక్షణ కేంద్రం

# సాంఘిక శాస్త్రం

(ప్రాథమికోన్నత స్థాయి)

## రూపొందించినవారు

1) **శ్రీ సుంకరి రాంబాబు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి, విజయనగరం జిల్లా

2) **డా॥ మహేశ్వరరావు సురెడ్డి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రావికమతం, విశాఖపట్నం జిల్లా

3) **శ్రీ వై. రవి,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, కన్నేపల్లి, అనంతపురం జిల్లా

4) **శ్రీమతి వి.పి.కె.ఎల్. సుశీల ఇంకొల్లు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవుల దీవి, గుంటూరు జిల్లా

5) **శ్రీ వి.వి. విజయరామారావు,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
ఎం.పి.యు.పి. స్కూల్, వెలగపూడి, ప్రకాశం జిల్లా

6) **శ్రీ దేవరకొండ శివశంకర్,** స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
పి.వి.సి.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రపాక, కృష్ణా జిల్లా

7) **శ్రీ రవిశంకర్ గొల్లమందల,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, ధర్మాపురం, కడప జిల్లా

8) **శ్రీ ఎస్. రాజశేఖర్ రెడ్డి,** ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, వెల్లంపల్లి, ప్రకాశం జిల్లా

## సంపాదకులు

## ప్రధాన సలహాదారులు

## సమన్వయము & మార్గదర్శనం

# 8వ తరగతి

## సాంఘిక శాస్త్రం

# 1 పటాల అధ్యయనం - విశ్లేషణ

ఆశించిన ఫలితాలు ...
- విషయ నిర్దేశిత పటాలను చదవగలుగుతారు, వాటి ఉపయోగాలను తెలుపుతారు.
- చిత్రానికి , పటానికి తేడాను వివరిస్తారు.

## కృత్యం - 1

1. పటము అనగానేమి?
2. మీకు తెలిసిన వివిధ రకాల పటాలను చెప్పండి?



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి–చిత్రము




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి - పటము

పై పాఠశాల చిత్రాన్ని, పటాన్ని పరిశీలించి తేడాలను గమనించండి.

చిత్రం వలె పటము నిజమైన అంశాలను చూపించదు. ముఖ్యమని భావించే అంశాలను చూపించడానికి చిహ్నాలను పటములో ఉపయోగిస్తారు. పటము స్కేల్ ఆధారంగా గీయబడుతుంది. ఈ పటాలను ప్రపంచంలో మొట్టమొదట 4000 సంవత్సరాల క్రితం "సుమేరియన్లు" మట్టి పలకలపైన తయారు చేసారు. తరువాత బాబిలోనియన్లు కూడా పటాలను మట్టి పలకలపైన తయారు చేసారు.



సుమేరియన్ మట్టి పలక




బాబిలోనియన్ మట్టి పలక

**కృత్యం - 2**

1. భూమి ఏ ఆకారంలో ఉంది?
2. భూమికి నమూనాగా దేనిని పిలుస్తారు?

**కృత్యం - 2**

1. పటాల ఉపయోగాలను వ్రాయండి.

_______________________________________________

_______________________________________________

## మన కాలంలో పటాల వినియోగం

నేటి కాలంలో దేశ అభివృద్ధికి, ప్రణాళికలను తయారు చేయడానికి, రోడ్లు, రైలు మార్గాలు నిర్మాణానికి, వ్యవసాయాభివృద్ధి కొరకు పటాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

## కృత్యం - 4

1. దిగువ పటాలను చదివి అవి ఏ అంశాలను సూచిస్తున్నాయో రాయండి?
2. పటము-1 దేనిని గురించి తెలుపుతుంది?
3. పటము-2 దేనిని గురించి తెలుపుతుంది?







ఏదో ఒక ప్రత్యేక అంశాన్ని సూచించే పటాలను "విషయ నిర్ధేశిత పటాలు" అందురు. అనగా పై పటాలను విషయ నిర్ధేశిత పటాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

వివిధ పటాలతో కూడిన పుస్తకాన్ని "అట్లాస్" అందురు.

### పటాల తయారీలో ఉపయోగించు రంగులు

| రంగు | భూ ఆచ్ఛాదన/ భూ వినియోగం |
|---|---|
| ముదురు ఆకుపచ్చ | అడవి |
| లేత ఆకుపచ్చ | గడ్డి భూములు |
| గోధుమ/ మట్టిరంగు | వ్యవసాయానికి అనువైన భూములు |
| పసుపు పచ్చరంగు (నైసర్గిక పటాలు) | పంటలు సాగవుతున్న ప్రాంతం |
| ముదురు ఊదా | పర్వతాలు |
| లేత ఊదా | గుట్టలు |
| పసుపు పచ్చ | పీఠ భూములు, చిత్తడి భూములు |
| లేత ఎరుపు | బంజరు భూములు |
| లేత నీలం | చెరువులు, నదులు, కాలవలు, బావులు వంటివి |
| ముదురు నీలం | సముద్రాలు, మహాసముద్రాలు |
| తెలుపు | ఖనిజాలు లభ్యమయ్యే ప్రదేశాలు |
| నలుపు | సరిహద్దులు |

## కృత్యం - 5

పై పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. పటములో తెలుపు రంగు దేనిని సూచిస్తుంది?
2. పటములో సరిహద్దులను చూపడానికి ఉపయోగించే రంగు?
3. పటములో అడవులను చూపడానికి ఉపయోగించే రంగు?

# నీవు నేర్చుకున్నది తెలుసుకో

**1. ఈ క్రింది ప్రశ్నలకు సరైన జవాబును ఎదురుగా నున్న బ్రాకెట్ నందు రాయండి.**

1. మొట్ట మొదట సుమేరియన్లు పటాలను వేటిపైన తయారు చేసారు. ( )
   ఎ) మట్టి పలకలు బి) రాయి సి) చెక్క డి) వస్త్రము
2. ఒక ప్రత్యేక అంశాన్ని సూచించే పటాలను ఏమని పిలుస్తారు. ( )
   ఎ) ఉబ్బెత్తు పటాలు బి) విషయ నిర్దేశిత పటాలు సి) రాజకీయ పటాలు డి) భౌతిక పటాలు

**2. ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

3. పటములో పర్వతాలను సూచించే రంగు ____________
4. అట్లాస్ అనగా ____________
5. ప్రస్తుత కాలంలో పటాలను ____________ కొరకు ఉపయోగిస్తున్నారు.



# 2 సూర్యుడు - శక్తి వనరు

ఆశించిన ఫలితాలు ...

➡ సౌరశక్తి, సౌరవికిరణం, సౌరపుటము, భువికిరణం, ఉష్ణసమతౌల్యం, ఉష్ణోగ్రత పటాలను వివరిస్తారు.

## కృత్యం - 1

1. భూమి మీద వేడిమికి కారణం ఎవరు?
2. ఉదయం, మధ్యాహ్నంల మధ్య వేడిలో తేడాను చెప్పండి?
3. వేసవి, శీతాకాలంల మధ్య వేడిలో తేడాను చెప్పండి?

### సూర్య కిరణాలు, సౌరశక్తి

సూర్యుడు నుండి నిరంతరం కిరణాల రూపంలో శక్తి విడుదల కావటాన్ని "సౌర వికిరణం" అందురు. సూర్యుడు నుండి విడుదలైన శక్తిలో కొంత శక్తి మాత్రమే భూఉపరితలాన్ని చేరుకుంటుంది. దీనినే "సౌర పుటము" అని పిలుస్తారు. భూమి తాను గ్రహించిన శక్తిలో కొంత శక్తిలో తిరిగి వాతావరణంలోకి విడుదల చేస్తుంది. దీనినే "భూవికిరణం" అందురు. సూర్య కిరణాలు మొదట భూమిని వేడెక్కిస్తాయి. తరువాత, భూమి వాతావరణాన్ని వేడెక్కిస్తుంది. కావున భూమి నుండి పైకి వెళ్లే కొద్దీ వేడి అనగా ఉష్ణోగ్రత తగ్గుతుంది.




### సూర్యుని కిరణాలు - భూమి ఉపరితలం

సూర్య కిరణాలు భూమిని చేరుకున్న తరువాత కూడా ఉపరితలం అంతా ఒకే రకంగా వేడి కలిగించవు. భూమి ఉపరితలం ఒంపుగా వుండటమే దీనికి కారణం. ప్రక్క చిత్రం చూస్తే భూమి ఉపరితలం ఒంపు కారణంగా భూమధ్యరేఖా ప్రాంతంలో తక్కువ విస్తీర్ణంలో పడేటంత సౌరశక్తి, భూమధ్యరేఖ నుంచి ఉత్తరానికి లేదా దక్షిణానికి వెళుతుంటే ఎక్కువ విస్తీర్ణంలో పడుతుంది. అందుకే ధృవాలు దగ్గర కంటే భూమధ్యరేఖ వద్ద వేడిగా ఉంటుంది.



## భూమి, నీటి ఉపరితలంపై తేడాలు

భూమి చాలా త్వరగా వేడెక్కి, త్వరగా చల్లబడుతుంది. ఇందుకు విరుద్ధంగా సముద్రం వేడెక్కడానికి, చల్లబడటానికి చాలా సమయం తీసుకుంటుంది. అందుకే భూమి, నీటి ఉపరితలంపై ఉష్ణోగ్రత తేడాలు ఉంటాయి. సముద్రతీర ప్రాంతాలలో సంవత్సరం పొడుగునా ఇంచుమించుగా ఒకే ఉష్ణోగ్రతలు ఉంటే, సముద్రానికి దూరంగా ఉన్న ప్రాంతాలలో వేసవి కాలంలో అతి వేడిగాను, శీతాకాలంలో అతి చల్లగాను ఉంటుంది.

### కృత్యం - 2




ప్రక్క పటాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

1. ఏ నగరాల ఉష్ణోగ్రతలు ఒక రకంగా ఉంటాయో రాయండి. ఎందుకు?

2. ఏ నగరాలపైన సముద్ర ప్రభావం ఉంటుంది?

## ఉష్ణోగ్రత - ఎత్తు

భూఉపరితలం నుండి ఎత్తునకు వెళ్లేకొలది ప్రతి 1000 మీటర్లకు సుమారు 6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత తగ్గుతుంది. కావున మైదాన, పీఠభూమి ప్రాంతాల కంటే పర్వత ప్రాంతాలు చల్లగా ఉంటాయి.

పై భారతదేశ పటాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. న్యూఢిల్లీ కంటే సిమ్లా వేసవిలో కూడా చల్లగా ఉంటుంది. కారణమేమిటి?

## ఉష్ణోగ్రత మండలాలు (ప్రాంతాలు)

ఉష్ణోగ్రతలను బట్టి భూమిని మూడు మండలాలుగా విభజించవచ్చు. అవి

1. భూమధ్యరేఖ మండలం (ఉష్ణ మండలం)
2. సమశీతోష్ణ మండలం
3. ధృవ మండలం (శీతల మండలం)




### కృత్యం - 3

పై చిత్రాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. కర్కట, మకర రేఖల మధ్య గల ప్రాంతం?
2. ధృవ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు ఏ విధంగా ఉంటాయి?

## వాతావరణ ఉష్ణోగ్రత

వాతావరణంలో వేడి లేదా చల్లని స్థితిని “వాతావరణ ఉష్ణోగ్రత” అందురు. ఒక ప్రాంతం యొక్క కనిష్ట మరియు గరిష్ట ఉష్ణోగ్రతలను నమోదు చేయడానికి “సిక్స్ గరిష్ట, కనిష్ట ఉష్ణ మాపకాన్ని” ఉపయోగిస్తారు. ప్రపంచంలో ఇప్పటి వరకు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతలు 57.8 డిగ్రీల సెంటీగ్రేడ్ లిబియా (ఆఫ్రికా) లోని అజిజియా వద్ద నమోదయ్యాయి. అత్యల్ప ఉష్ణోగ్రతలు −89.2 డిగ్రీల సెంటీగ్రేడ్ అంటార్కిటికాలోని వొస్తాక్ కేంద్రం వద్ద నమోదయ్యాయి.

### కృత్యం - 4




సంఖ్యారేఖ ఆధారంగా ప్రక్క ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఏ ఉష్ణోగ్రత ఎక్కువ: $5^0$C, లేక $-5^0$C?
2. ఈ రెండు ఉష్ణోగ్రతలలో దేని దగ్గర మనకు ఎక్కువ చలిగా అనిపిస్తుంది?
3. $-5^0$C నుండి $5^0$C వరకు ఎన్ని డిగ్రీల తేడా ఉంది?

## ఉష్ణోగ్రత పటాలు

ఉష్ణోగ్రతలను చూపు గ్రాఫ్‌లను "ఉష్ణోగ్రత పటాలు" అందురు. దిగువన విశాఖపట్నం నెలసరి కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు పట్టిక ఆధారంగా ఉష్ణోగ్రత పటాన్ని గీయడం జరిగింది.

(విశాఖపట్టణం నెలసరి సగటు ఉష్ణోగ్రత)

| నెల | గరిష్ఠ $^0$C | కనిష్ఠ $^0$C |
|---|---|---|
| జనవరి | 32 | 19 |
| ఫిబ్రవరి | 32 | 21 |
| మార్చి | 32 | 23 |
| ఏప్రిల్ | 33 | 25 |
| మే | 33 | 26 |
| జూన్ | 30 | 24 |
| జూలై | 29 | 24 |
| ఆగష్టు | 28 | 24 |
| సెప్టెంబర్ | 29 | 24 |
| అక్టోబర్ | 32 | 24 |
| నవంబర్ | 33 | 22 |
| డిసెంబర్ | 32 | 21 |

(విశాఖ నెలసరి సగటు ఉష్ణోగ్రతలు)




### కృత్యం - 5

పై పట్టిక, గ్రాఫ్‌లను చదివి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. విశాఖలో ఏ నెల కనిష్ఠ ఉష్ణోగ్రత అతి తక్కువ ఉంది? అది ఎంత?
2. విశాఖలో చాలా వేడిగా ఉండే నెల ఏది? ఆ నెలలో సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత ఎంత?
3. విశాఖలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంచుమించుగా అన్ని నెలలో సమానముగా ఉండటానికి కారణం?

### కృత్యం - 6

ప్రక్క పేజీలోని అనంతపురం ఉష్ణోగ్రతల పట్టిక ఆధారంగా ఉష్ణోగ్రత పటాన్ని గీయండి.



| (అనంతపురం నెలసరి సగటు ఉష్ణోగ్రతలు) | | |
|---|---|---|
| నెల | గరిష్ట $^0$C | కనిష్ట $^0$C |
| జనవరి | 30 | 17 |
| ఫిబ్రవరి | 33 | 19 |
| మార్చి | 37 | 22 |
| ఏప్రిల్ | 39 | 26 |
| మే | 39 | 26 |
| జూన్ | 35 | 25 |
| జూలై | 33 | 24 |
| ఆగష్టు | 33 | 24 |
| సెప్టెంబర్ | 33 | 23 |
| అక్టోబర్ | 32 | 23 |
| నవంబర్ | 30 | 20 |
| డిసెంబర్ | 29 | 18 |

ప్రక్క పట్టికను పరిశీలించి అనంతపురముకు సంబంధించి కింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

1. అనంతపురములో నవంబరులో ఎంత చలిగా ఉంటుంది?
2. అనంతపురములో ఏ నెలలో గరిష్ట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది?
3. సంవత్సరంలో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత, అతి తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతకి మధ్య తేడా ఎంత?
4. అనంతపురములో బాగా వేడిగా ఉండే మూడు నెలలు ఏవి?
5. బాగా చలిగా ఉండే మూడు నెలలు ఏవి?

## వాతావరణం వేడెక్కడం

మన చుట్టూ ఉన్న వాతావరణం లేదా గాలి సూర్యకిరణాలు వల్ల నేరుగా వేడెక్కదు. సూర్యకిరణాలు ముందుగా భూమిని వేడెక్కిస్తాయి. ఆ తరువాత భూమి నుంచి వేడి వికిరణం చెందుతూ మన చుట్టూ ఉన్న గాలి వేడెక్కుతుంది. అందుకే భూమి దగ్గర వేడి ఎక్కువగా ఉంటుంది. వాతావరణం పైకి వెళుతున్న కొద్దీ చల్లగా వుంటుంది.

## ఉష్ణ సమతౌల్యం

సౌర పుటము ద్వారా భూమి ఎంతైతే శక్తిని గ్రహిస్తుందో, అంతే శక్తిని విడుదల చేస్తుంది. దీనినే "ఉష్ణ సమతౌల్యం" అందురు. అయితే బొగ్గుపులుసు వాయువు (కార్బన్ డై ఆక్సైడ్) వంటి కొన్ని వాయువులు భువికిరణాన్ని అడ్డుకుంటున్నాయి. డీజిల్, పెట్రోల్ వంటి వాటి వినియోగం పెరగడం, అడవులను నరికివేయడం వంటి వాటి వల్ల వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు శాతం పెరుగుతుంది. దీనినే "భూగోళం వేడెక్కడం" అంటారు.

**కృత్యం - 7**

1. భూగోళం వేడెక్కడానికి కారణమైన మరికొన్ని మానవ కార్యకలాపాలను రాయండి.
2. భూగోళం వేడెక్కడం తగ్గించడానికి కొన్ని సూచనలు చేయండి.

# 3 భూ చలనాలు - రుతువులు

ఆశించిన ఫలితాలు ...

- కాలాలు (ఋతువులు) ఏర్పడటాన్ని ప్రభావితం చేసే కారకాలను వివరిస్తారు.

**కృత్యం - 1**



చిత్రం 3.1 : వివిధ కాలాల్లో లాన్‌సెస్టర్ (అమెరికా సంయుక్త రాష్ట్రాలు) లోని ఒక చెట్టు

1. పై చిత్రంలో ఉంది ఒకే చెట్టా, లేక వేరు వేరు చెట్లా?
2. ఈ చెట్లలలో ఏమి తేడాలను గమనించారు?

## మారుతున్న కాలాలు

ఒకే సంవత్సరంలో కాలాలు మారుతూ ఉంటాయి. కాలం గడుస్తున్న క్రమంలో మన పరిసరాలలో నిరంతరం మార్పులు వస్తుంటాయి. మొక్కలు, చెట్లు పూలు పూస్తాయి, కాయలు కాస్తాయి, జంతువుల ప్రవర్తనలో మార్పు ఉంటుంది. నెలలు గడుస్తున్న కొద్దీ చెట్లు ఆకులను రాల్చడం గమనించి ఉంటారు. కొంత కాలం బోసిగా ఉండి చెట్లు కొత్త చిగుళ్ల తొడుగుతాయి. మళ్ళీ పూలు పూస్తాయి, కాయలు కాస్తాయి. అదే విధంగా వివిధ కాలాలలో వేరు వేరు రకాల పళ్లు, కూరగాయలు రావడం గమనించి ఉంటారు. కొన్ని నెలల్లో చాలా వేడిగాను, మరికొన్ని నెలల్లో చాలా చలిగా లేదా వానలు పడుతూ ఉంటాయి.

కాలాలు భూమి మొత్తము మీద ఒకే రకంగా ఉండవు. ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం అయితే, దక్షిణార్ధగోళంలో శీతాకాలం ఉంటుంది. కాలాల క్రమాన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి.

**కృత్యం - 2**




1. గ్లోబును చూసి భూమధ్యరేఖకు దక్షిణాన ఉన్న దేశాలను గుర్తించండి.
   ఆసియా : ..................................................
   ఆఫ్రికా : ..................................................
   యూరప్ : ..................................................
   ఉత్తర అమెరికా : ..........................................
   దక్షిణ అమెరికా : ..........................................
   ఆస్ట్రేలియా : ..............................................
2. భూమధ్యరేఖకు మొత్తం దక్షిణాన ఉన్న ఖండం ఏదైనా మీకు కనిపించిందా?
3. భూమధ్యరేఖకు మొత్తం దక్షిణాన ఉన్న ఖండం ఏదైనా మీకు కనిపించిందా?
4. భూమధ్యరేఖకు ఉత్తరాన, దక్షిణాన విస్తరించిన ఖండం ఏదైనా మీకు కనిపించిందా?
5. కాలాల మాయాజాలానికి సంబంధించి ప్రతి ఒక్కరూ మూడు ప్రశ్నలు రాయండి. వాటికి సమాధానాలు కనుక్కోటానికి ప్రయత్నిద్దాం.

### కాలాలను ప్రభావితం చేసే అంశాలు

**1. భూమి ఉపరితలం ఒంపుగా వుండటం**

భూమి గోళాకారంలో ఉన్నందువల్ల వేరు వేరు ప్రాంతాలు వేడెక్కడంలో తేడాలు ఉంటాయి. ధృవాలతో పోలిస్తే భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ప్రాంతాలు బాగా వేడెక్కుతాయి.

**2. భూమి అక్షం మీద తన చుట్టూ తాను తిరగడం (భూభ్రమణం)**

ఉత్తర, దక్షిణ ధృవాలను కలుపుతూ గీసే ఊహారేఖలను అక్షం అందురు. భూమి మీద ఉన్న ప్రాంతాలు ఈ రేఖ గుండా ఒకసారి ప్రయాణిస్తాయి. ఇంకో మాటలో చెప్పాలంటే తన అక్షం మీద తాను ఒకసారి తిరిగి రావడానికి భూమికి 24 గంటలు పడుతుంది.




**కృత్యం**

గ్లోబు తీసుకుని కొంత దూరం నుంచి దాని మీదకు టార్చిలైటు కాంతి ప్రసరింపచేయండి. టార్చ్ కాంతి వల్ల గ్లోబు మీద సగభాగం ప్రకాశవంతం అవుతుంది. ఈ కాంతి ముందు గ్లోబుని తిప్పుతూ వున్నా సగభాగమే ప్రకాశవంతంగా ఉంటుంది.

భూమి పడమర వైపు నుంచి తిరుగుతుంది. దీనివల్లనే మనకు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు తూర్పున ఉదయించి, పశ్చిమాన అస్తమిస్తున్నట్లు కనిపిస్తుంది. భూభ్రమణం వలన పగళ్లు, రాత్రులు ఏర్పడతాయి. సూర్యునికి ఎదురుగా ఉన్న భాగంలో పగలు అవుతుంది. వ్యతిరేకముగా ఉన్న భాగంలో రాత్రి అవుతుంది.

**3. సూర్యుని చుట్టూ తిరిగే తలంతో పోలిస్తే తన చుట్టూ తానే తిరిగే అక్షం ఒంపు కలిగి ఉండటం.**

**దిగువ చిత్రంలో దీన్ని చూడవచ్చు.**

**4. సూర్యుని చుట్టూ భూమి తిరగడం (పరిభ్రమణం)**

భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుంది. దీనినే పరిభ్రమణం అందురు. ఒక పరిభ్రమణానికి 365 రోజుల 5 గంటల 56 ని॥ పడుతుంది. ఈ కాలాన్నే భూమి మీద ఒక సంవత్సరం అంటారు. భూమి సూర్యుని చుట్టూ తిరిగే మార్గాన్నే "కక్ష్య" అందురు. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరగడం వలన రుతువులు లేదా కాలాలు ఏర్పడుతున్నాయి. దీనిని దిగువ చిత్రంలో చూడవచ్చు.




చిత్రం 3.3 : ఉత్తర - దక్షిణార్ధ గోళాల్లో ఋతువులు

**కృత్యం - 3**

పై చిత్రాన్ని పరిశీలించి, మీ ఉపాధ్యాయుని సహాయంతో దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. భూమి తన చుట్టూ తాను తిరగకపోతే ఏమి జరుగుతుంది?
2. ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం ఏయే నెలలో ఉంటుంది?
3. కర్కటరేఖ మీదకు సూర్యుడు ఏ తేదీన వస్తాడు?
4. మకర రేఖ మీదకు సూర్యుడు ఏ తేదీన వస్తాడు?

**మీకు తెలుసా?**

మార్చి 21, సెప్టెంబర్ 23న భూమధ్యరేఖ మీదకు సూర్యుడు వస్తాడు. కావున ఈ రెండు రోజులు ప్రపంచ వ్యాప్తంగా పగలు, రాత్రి సమానంగా వుంటాయి. ఈ రెండు రోజులను "విషవత్తులు" అందురు.

# 4 అడవులు - ఖనిజాలు: వినియోగం, సంరక్షణ

ఆశించిన ఫలితాలు ...
- అడవులను వర్గీకరిస్తారు.
- అడవులను సంరక్షించడానికి సూచనలు చేస్తారు.
- వివిధ రకాల ఖనిజాలు ఉపయోగాలను వివరిస్తారు.

**కృత్యం - 1**

1. మీలో కొంత మందికి దగ్గరలోని అడవి తెలిసే ఉంటుంది - అక్కడి చెట్లు, మొక్కలు, జంతువులు, రాళ్లు, వంకలు, పక్షులు, పురుగులు చూసి ఉంటారు. ఇవి తెలిసిన వాళ్లు వాటి గురించి వివరించండి. అక్కడ ఏం చేస్తారో చెప్పండి.
2. కట్టెపుల్లలు, ఆకులు, పళ్లు లేదా దుంపలు సేకరించటానికి మీరు ఎప్పుడైనా అడవికి వెళ్లారా? దాని గురించి తరగతిలో వివరించండి. మీ ప్రాంతంలో అడవి నుంచి ప్రజలు సేకరించే వస్తువుల జాబితా తయారు చేయండి. అలా సేకరించిన వాటిని ఏమి చేస్తారు.
3. గత తరగతులలో మీరు అడవుల గురించి, అక్కడ నివసిస్తున్న ప్రజల గురించి చదివారు. అవి గుర్తు తెచ్చుకుని అటవీ ప్రజల గురించి మాట్లాడండి.
4. తరగతిలో ప్రతి ఒక్కరూ అడవి చిత్రం గీసి వాటిని పోల్చండి.
5. మన జానపద కథలు, పురాణాలు పలుమార్లు అడవులను పేర్కొంటాయి. అటువంటి కథ ఏదైనా తరగతిలో చెప్పండి.
6. అనేక అడవులను ప్రజలు పవిత్రంగా భావించి పూజిస్తారు. దేవుళ్లు, దేవతలు నివసించే ప్రాంతాలుగా కొన్ని అడవులు ప్రఖ్యాతిగాంచాయి. వాటి గురించి తెలుసుకొని తరగతి గదిలో చెప్పండి.

## అడవి అంటే ఏమిటి?

విశాలమైన భూభాగంలో అనేక రకాలైన చెట్లు, పొదలు, జంతువులు సహజంగా జీవిస్తూ, ఎటువంటి మానవ జోక్యం లేకుండా ఉండే ప్రాంతాన్ని “అడవి” అందురు.



**అడవుల రకాలు**

| అటవీ రకం | ఉండే ప్రాంతాలు | పెరిగే చెట్లు |
|---|---|---|
| 1. సతత హరిత అడువులు | ఎక్కువ వర్షపాతం, ఉష్ణోగ్రత ఉండే భూమధ్యరేఖ ప్రాంతం, కేరళ, అండమాన్ నికోబర్ దీవులు | వెదురు, కదంబం, నేరేడు |
| 2. ఆకు రాల్చే అడవులు | కొన్ని నెలలు పాటు వర్షాలు పడి, సంవత్సరంలో అధిక కాలం పొడిగా వెచ్చగా ఉండే భారతదేశం, ప్రధానంగా ఆంధ్రప్రదేశ్. | టేకు, మద్ది, వెలగ, వేప |
| 3. ముళ్ల అడువులు | చాలా తక్కువ వర్షపాతం, ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉండే ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, అనంతపురం | తుమ్మ, బలుసు, రేగు |
| 4. సముద్ర తీరపు చిత్తడి అడువులు | సముద్ర తీర ప్రాంతాలు | ఉప్పు, పొన్న, ఉరడ, మడ, కదిలి |

**కృత్యం - 2**

పై పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఆకు రాల్చే అడవులలో పెరిగే ప్రధాన చెట్లు ఏవి?
2. సతత హరిత అడవులు ఏ ప్రాంతాలలో పెరుగుతాయి?
3. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఏ రకమైన అడవులు కలవు?

**కృత్యం - 3**

1. అడవుల వలన ఉపయోగాలు రాయండి?
2. అడవులను సంరక్షించడానికి సూచనలు చేయండి?



**ఖనిజాలు అనగానేమి?**

భూమి నుండి తవ్వి తీసే పదార్థాలను "ఖనిజాలు" అందురు. ఇసుక, ఇనుము, రాగి, సీసం వీటికి ఉదాహరణలుగా చెప్పవచ్చు.

## కృత్యం - 3

1. మీ ఇంటిలో ఖనిజాలతో తయారయ్యే వస్తువుల పేర్లు రాయండి?
2. ఇంటి నిర్మాణంలో వాడే ఖనిజాలను రాయండి?




ఒకసారి ఉపయోగించిన, మరల ఉపయోగించుకోవడానికి అవకాశం ఉండే వనరులను పునరుద్ధరింపబడే వనరులు అందురు. ఒకసారి ఉపయోగిస్తే మరల పొందలేని వనరులను అంతరించిపోయే వనరులు అందురు. ఖనిజాలాన్ని అంతరించిపోయే వనరులు. కావున వాటిని పరిమిత స్థాయిలో ఉపయోగిస్తూ సంరక్షించుకోవాలి.

కింద ఇచ్చిన సహజ వస్తువులను పునరుద్ధరింపబడేవి, అంతరించిపోయేవిగా వర్గీకరించండి.

ఖనిజం అయితే టిక్కు (✔) పెట్టండి. కాకపోతే ఇంటూ (×) పెట్టండి. వెదురు, బొగ్గు, సుముద్రపు నీరు, మట్టి, చీమలు, ఇసుక, ఇనుప ఖనిజం, వజ్రాలు, చెట్లు, ముడి చమురు, గడ్డి, గాలి, పాలరాయి, చేపలు, బావినీళ్లు, సూర్యకాంతి.

| పునరుద్ధరింపబడే వనరు | అంతరించిపోయే వనరు | ఖనిజాలు |
|---|---|---|
| 1. వెదురు | | × |
| 2. | బొగ్గు | ✔ |
| 3. | | |
| 4. | | |




## కృత్యం - 4

ప్రక్క పటమును చదివి దిగువ పట్టికను నింపండి.

| జిల్లా | ఖనిజం |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

## గని అనగానేమి?

ఖనిజాలను తవ్వి తీసే ప్రాంతాన్ని “గని” అందురు.

**గనులు - రకాలు**

- **ఓపెన్ కాస్ట్ మైనింగ్**
  - భూమిని తవ్వి ఖనిజాలను వెలికి తీస్తారు
- **భూగర్భ మైనింగ్**
  - భూమి లోపల చాలా లోతులో ఉండే ఖనిజాలను సొరంగాలు నిర్మించి ఖనిజాలను వెలికి తీస్తారు







### కృత్యం - 5

1. మీకు దగ్గరలో గనులు ఉండే ప్రాంతాల పేర్లు, ఆ గని తీసే ఖనిజాలను రాయండి?
2. ఖనిజాలు వలన ఉపయోగాలను రాయండి?
3. ఖనిజాలు ఎవరికి చెందుతాయో మీ ఉపాధ్యాయుని సహాయంతో రాయండి?

# 5 ద్రవ్యం, బ్యాంకింగ్

ఆశించిన ఫలితాలు ...
- ద్రవ్యం వలన ఉపయోగాలను వివరిస్తారు.
- నేటి సమాజంలో బ్యాంకింగ్ వ్యవస్థ పాత్రను వివరిస్తాయి.
- వివిధ బ్యాంకింగ్ సేవలను తెలుపుతారు.

**కృత్యం - 1**

1. మీకు కావలసిన వస్తువులను దేనితో కొంటారు?
2. డబ్బు లేకుండా జరిగే మార్పిడులు ఏమైనా మీకు తెలుసా?

## వస్తు మార్పిడి

డబ్బులు వాడుకలేని కాలంలో ఈ పద్ధతి అమలులో ఉండేది. డబ్బులు లేకుండా ఒక వస్తువును ఇచ్చి మరొక వస్తువును తీసుకోవటాన్ని “వస్తు మార్పిడి” అందురు.

ఉదాహరణకు, మోహన్ తన దగ్గర వున్న బియ్యాన్ని రంగమ్మకు ఇచ్చి ఆమె దగ్గర పళ్ళు కొనుక్కోవడం. అదే విధంగా ప్రస్తుత కాలంలో పాత వస్తువులను ఇచ్చి ఉల్లిపాయలను పొందడం కూడా వస్తు మార్పిడియే.






**కృత్యం - 2**

1. ప్రస్తుత కాలంలో వస్తు మార్పిడి పద్ధతిలో జరిగే మరికొన్ని సంఘటనలను రాయండి?
2. వస్తు మార్పిడిలో కలిగే సమస్యలను ఊహించి రాయండి?

## డబ్బుతో మార్పిడి

డబ్బును వినియోగిస్తే సరుకుల మార్పిడిలో సమస్యలు వుండవు. అప్పుడు ఏదైనా వస్తువు అదనంగా వున్న వ్యక్తి వాటి అవసరం ఉండి, తనకు కావలసినవి ఉన్న వ్యక్తి కోసం వెతకవల్సిన పనిలేదు. డబ్బు మాధ్యమంగా పని చేస్తుంది. ఉదాహరణకు గోపాల్ అనే వ్యక్తి తన దగ్గర అదనంగా ఉన్న ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్మి, తనకు కావాల్సిన వస్తువులను వెంటనే కొనుక్కోవచ్చు.

## పరిణామక్రమంలో డబ్బు

వస్తు మార్పిడిలో సమస్యలను అధిగమించడానికి పురాతన కాలంలో ధాన్యం, పశువులను మాధ్యమంగా ఉపయోగించేవారు. అయితే వీటి నిల్వ, రవాణాలు కష్టంగా ఉండేవి. కావున కాలక్రమంలో లోహా (రాగి, ఇత్తడి, వెండి, బంగారం) లను మార్పిడి మాధ్యమంగా ఉపయోగించడం మొదలుపెట్టారు. తరువాత కాలంలో లోహాలతో మార్పిడి చేసిన ప్రతిసారి వాటిని తూకం వేయాల్సి వచ్చేది మరియు వాటి నాణ్యతను చూడవలసి వచ్చేది. దీని వలన లోహ మార్పిడిలో కూడా సమస్యలు వచ్చేవి. ఈ సమస్యలను అధిగమించడానికి తరువాత కాలంలో ప్రస్తుత కాలంలో ఉపయోగిస్తున్న "కాగితపు డబ్బు" ను ఉపయోగించడం ప్రారంభించారు.



1. కాగితపు డబ్బులో గల లోపాలను ఊహించి రాయండి.

## ప్లాస్టిక్ లేదా పాలిమర్ బ్యాంక్ నోట్లు

కాగితపు నోట్లకు కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. అది మురికి అవుతుంది, చిరిగిపోతుంది. దాంతో నోట్లకు ప్లాస్టిక్‌ను ఉపయోగించాలన్న భావన ఏర్పడింది. ప్లాస్టిక్ లేదా పాలిమర్ నోట్లు పాడవ్వకుండా చాలా కాలం మన్నుతాయి. వీటిలో నకిలీ నోట్లను కూడా తేలికగా గుర్తించవచ్చు. ఇది నీటికి తడవదు, పర్యావరణానికి హాని చెయ్యదు. (దీంతో తిరగి నోట్లు తయారు చేయవచ్చు). లోహాల వాడకం నుండి కాగితపు డబ్బు వాడకం, కాగితపు డబ్బు నుండి ప్లాస్టిక్ డబ్బు వాడకంలోకి రావచ్చు. డబ్బుకు వాడే పదార్థాల వల్ల దాని విలువ ప్రభావితం అవుతుందని భావిస్తున్నారా?

**భారతదేశంలో డబ్బును ముద్రించి పంపిణీ చేసే బాధ్యత భారతీయ రిజర్వు బ్యాంక్‌ది.**

# బ్యాంకింగ్

## కృత్యం - 3

1. మీ తల్లిదండ్రులు మీకు ఇచ్చే డబ్బులను ఎక్కడ దాచుకుంటారు?
2. మీ తల్లిదండ్రులు డబ్బును ఎక్కడ పొదుపు చేస్తారు?

ప్రాచీన కాలంలో తమ దగ్గర గల డబ్బును ప్రజలు "స్వర్ణకారుడు" వద్ద ఉంచి రసీదు పొందేవారు. తరువాత కాలంలో స్వర్ణకారుడు ప్రజలకు అప్పులను కూడా ఇవ్వడం ప్రారంభించారు. అయితే తరువాత స్వర్ణకారుడుపై నమ్మకం సన్నగిల్లింది. ఈ పరిస్థితులలో బ్యాంకులు ఏర్పడ్డాయి.

## కృత్యం - 4

స్వర్ణకారుడుపై నమ్మకం సన్నగిల్లడానికి కారణాలను ఊహించి రాయండి?



### ఆధునిక బ్యాంకులు అందిస్తున్న ఇతర సేవలు

- డెబిట్ కార్డు
- క్రెడిట్ కార్డు
- మొబైల్ బ్యాంకింగ్
- ఇంటర్నెట్ బ్యాంకింగ్
- లాకర్ సదుపాయం
- ఆటోమేటిక్ టెల్లర్ మిషన్ (ఎ.టి.ఎం.) సదుపాయం
- పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ (పి.ఓ.ఎస్.)
- క్యాష్ డిపాజిట్ మిషన్ (సి.డి.ఎం.)
- లాకర్ సదుపాయం
- చెక్కు
- డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.)























**కృత్యం - 5**

1. ప్రస్తుత కాలంలో బ్యాంకులు చేస్తున్న వివిధ సేవలను మీ ఉపాధ్యాయుని సహాయంతో రాయండి?
2. బ్యాంకులలో డబ్బులను పొదుపు ఎందుకు చేస్తారో మీ ఉపాధ్యాయుని సహాయంతో రాయండి?

# 6 జీవనోపాధులు - సాంకేతిక విజ్ఞాన ప్రభావం

ఆశించిన ఫలితాలు ...

- వ్యవసాయం, పరిశ్రమలలో సాంకేతికత తీసుకువచ్చిన మార్పులను వివరిస్తారు.
- సాంకేతిక ప్రజల జీవితాలతో తీసుకువచ్చిన మార్పులను తెలుపుతారు.

**కృత్యం - 1**

1. పొలం దున్నడానికి ఒకప్పుడు దేనిని ఉపయోగించేవారు?
2. వ్యవసాయం చేయటంలో ఇటీవల వచ్చిన మార్పులను చెప్పండి?
3. ప్రాచీన కాలంలో రవాణా కొరకు వీటిని ఉపయోగించేవారు?
4. ప్రస్తుతం రవాణా కొరకు వేటిని ఎక్కువగా ఉపయోగిస్తారు?

## సాంకేతిక విజ్ఞానంలో మార్పులు

సాంకేతిక విజ్ఞానాన్ని మనం రోజూ చూస్తున్నాం, వినియోగించుకుంటూ ఉన్నాం. టీవి పెట్టినా, మొబైల్ ఫోన్‌లో మాట్లాడినా, కంప్యూటర్‌పై పని చేస్తున్నా మీరు అత్యంతాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఇది కొత్త ఉత్పత్తులకు దారి తీస్తుంది. ఏదైనా పని విధానం మెరుగు పరుచటం లేదా ఏదైనా జ్ఞానాన్ని రోజువారీ జీవితావసరాలకు ఉపయోగించుకుంటే అది సాంకేతిక విజ్ఞానం అవుతుంది. పెన్సిలు చెక్కినా, కూరగాయలు తరిగినా, కోసినా, వేరువేరు పాత్రలలో వంట చేసినా మీరు సాంకేతిక విజ్ఞానాన్ని వుపయోగించుకుంటున్నారు అని అర్థం. మనం వాడే చిన్న చిన్న పరికరాల నుంచి, సంక్లిష్ట యంత్రాల వరకు అన్నీ సాంకేతిక విజ్ఞానంలో భాగమే. ఇది ఇంటిలో కావచ్చు. కర్మాగారంలో కావచ్చు లేక ప్రసార సాధనాలకు కావచ్చు, రవాణాకు కావచ్చు.









## వ్యవసాయరంగంలో సాంకేతిక మార్పులు

| ఒకప్పుడు | ప్రస్తుతం |
|---|---|



పై బొమ్మలు ఆధారంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత తీసుకువచ్చిన మార్పులను రాయండి?

## పారిశ్రామిక రంగంలో సాంకేతిక మార్పులు

| ఒకప్పుడు | ప్రస్తుతం |
|---|---|



పై బొమ్మలు ఆధారంగా పారిశ్రామిక రంగంలో సాంకేతికత తీసుకువచ్చిన మార్పులను రాయండి?

## సమాచార రంగంలో సాంకేతిక మార్పులు

| ఒకప్పుడు | ప్రస్తుతం |
|---|---|



పై బొమ్మలు ఆధారంగా సమాచార రంగంలో సాంకేతికత తీసుకువచ్చిన మార్పులను రాయండి?

## రవాణా రంగంలో సాంకేతిక మార్పులు

| ఒకప్పుడు | ప్రస్తుతం |
|---|---|



పై బొమ్మలు ఆధారంగా రవాణా రంగంలో సాంకేతికత తీసుకువచ్చిన మార్పులను రాయండి?

# 7 ప్రజారోగ్యం - ప్రభుత్వం

ఆశించిన ఫలితాలు ...
- ప్రజారోగ్యంలో ప్రభుత్వం పాత్రను వివరిస్తారు.
- ప్రజారోగ్య సదుపాయాలను తెలుపుతాయి.

**కృత్యం - 1**

ప్రభుత్వ ప్రవేటు వైద్య సేవలకు, ప్రవేటు వైద్య సేవలకు తేడాలను రాయండి?

## ప్రజా ఆరోగ్య సదుపాయాలు

ప్రజలకు ప్రభుత్వము కల్పించు వైద్య సౌకర్యాలను "ప్రజా ఆరోగ్య సదుపాయాలు" అందురు.

## వివిధ స్థాయిలలో ప్రజా ఆరోగ్య సేవలు

| స్థాయి | ప్రజా ఆరోగ్య సదుపాయం |
|---|---|
| గ్రామం | ఆశ కార్యకర్త  |
| 5000 జనాభా ( 2-3 గ్రామాలకు) | ఉప ఆరోగ్య కేంద్రం  |

| స్థాయి | ప్రజా ఆరోగ్య సదుపాయం |
|---|---|
| 30000 జనాభా(మండలం ) | ప్రాథమిక ఆరోగ్య కేంద్రం  |
| 4-5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | ప్రజా ఆరోగ్య కేంద్రం (30 పడకల ఆసుపత్రి )   |
| డివిజన్ | డివిజనల్ ఆసుపత్రి ( 100 పడకల ఆసుపత్రి)   |
| జిల్లా | జిల్లా ఆసుపత్రి  |

## కృత్యం - 2

1. 100 పడకల ఆసుపత్రి ఏ స్థాయిలో ఉంటుంది?
2. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంత జనాభాకు ఒకటి ఏర్పాటు చేస్తారు?
3. గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవను అందించేది ఎవరు?

# ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర ఆరోగ్య సేవలు
















## కృత్యం - 3

1. పై చిత్రాలను బట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న ఆరోగ్య సేవలను వివరించండి?

# 8 భారత జాతీయోద్యమం

ఆశించిన ఫలితాలు ...
- జాతీయోద్యమం చరిత్రను వివరిస్తారు.
- స్వాతంత్ర్య సమరయోధుల కృషిని, త్యాగాలను ప్రశంసిస్తారు.

## కృత్యం - 1

1. భారతదేశాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం ఎవరు పరిపాలించారు?
2. మన దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది?
3. బ్రిటీష్ వారి పాలనలో భారతీయులు పడిన ఇబ్బందులను ఊహించి రాయండి?

భారతదేశ స్వాతంత్ర్యం కొరకు భారతీయులు చేసిన ఉద్యమాన్ని "భారత జాతీయోద్యమం" అని అందురు. ఈ ఉద్యమం "భారత జాతీయ కాంగ్రెస్" 1885వ సంవత్సరంలో ఏర్పడటంతో ఊపందుకుంది. భారత జాతీయోద్యమ చరిత్రను అనగా 1885 నుండి 1947 ఆగష్టు 15వ తేదీ వరకు మూడు దశలుగా విభజించవచ్చు.



## మితవాద జాతీయ నాయకులు


సురేంద్రనాథ్ బెనర్జీ



గోపాలకృష్ణ గోఖలే


దాదాభాయి నౌరోజీ

## అతివాద జాతీయ నాయకులు


బిపిన్ చంద్రపాల్


లాలా లజపతి రాయ్


బాల్ గంగాధర్ తిలక్


అనిబిసెంట్

1. లాల్, బాల్, పాల్ గా పేరుగాంచిన అతివాద కాంగ్రెస్ నాయకులు మొదటి ముగ్గురు.
2. వీరు అతివాద భావాలతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసారు.
3. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా స్వదేశీ ఉద్యమాన్ని నడిపిరి.
4. అనిబిసెంట్ మరియు బాలగంగాధర్ తిలక్ హోంరూల్ ఉద్యమాన్ని నడిపిరి.

## కృత్యం - 2

1. మితవాదులు పాటించిన పద్ధతులను రాయండి?
2. హోంరూల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?

## గాంధేయవాద దశ



1. జాతిపితగా పేరుగాంచిన మహాత్మాగాంధీ.
2. వీరు స్వాతంత్ర్యోద్యమంలో శాంతి, అహింస అనే రెండు ఆయుధాలతో సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం వంటి ఉద్యమాలతో బ్రిటీష్ వారిని భారతదేశం నుంచి తరిమివేసెను.
3. స్వాతంత్ర్యోదమ్యంలో "చేయండి లేదా చావండి" అని నినాదమిచ్చెను. (క్విట్ ఇండియా ఉద్యమం)
4. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1948 జనవరి 30వ తేదీన మరణించెను.



1. విప్లవవాది జాతీయవాదిగా పేరుగాంచిన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్.
2. 'ఆజాద్ హింద్ ఫౌజ్' ను స్థాపించడమే గాక ఛలో ఢిల్లీ అనే నినాదాన్ని ఇచ్చాడు.
3. భారతీ జాతీయ సైన్యాన్ని స్థాపించాడు.
4. 1945 ఆగష్టు 23న విమాన ప్రమాదంలో మరణించాడు.



1. మరొక విప్లవ జాతీయ నాయకుడు భగత్‌సింగ్.
2. భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారితో పోరాటం సాగించి అతి చిన్న వయస్సులోనే తన ప్రాణాలను విడియిపెట్టాడు.

### కృత్యం - 3

1. భారత జాతీయోద్యమంలో గాంధీజీ పాత్రను వివరించండి?

2. భారత జాతీయ సైన్యాన్ని ఎవరు ఏర్పాటు చేసారు?

# 9 భారత రాజ్యాంగం - ఎన్నికలు, హక్కులు

ఆశించిన ఫలితాలు ...
- భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతారు.
- ఎన్నికల అవసరాన్ని వివరిస్తారు.
- రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుపుతారు.

**భారత రాజ్యాంగం:**

మన దేశాన్ని పరిపాలించుకోవడానికి ఎటువంటి చట్టాలు చేయాలి. ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది? పౌరుల పాత్ర, వారి హక్కులు తెలియపరిచే గ్రంథమే భారత రాజ్యాంగం.




**రాజ్యాంగ సభ:**

రాజ్యాంగాన్ని రచించడానికి ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కూడిన సభ. రాజ్యాంగ రచనా కమిటీకి డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షుడుగా వ్యవహరించారు.


PREAMBLE

WE THE PEOPLE OF INDIA having solemnly resolved to constitute India into a SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC and to secure to all it's citizen

JUSTICE, social, economic and political
LIBERTY of thought, expression,belief, faith and worship
EQUALITY of status and of opportunity
and to promote among them all
FRATERNITY assuring the dignity of individual and the unity and integrity of the nation.

IN OUR CONSTITUENT ASSEMBLY the twenty-sixth day of November, 1949, do, HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION

రాజ్యాంగ ప్రవేశిక

**రాజ్యాంగ పీఠిక :**

రాజ్యాంగ మౌలిక సూత్రాలను ఉద్దేశాలను తెలియజేసేది రాజ్యాంగ పీఠిక.

**రాజ్యాంగ మౌలిక సూత్రాలు :**

సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశమే కాక దేశ ప్రజలకు న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించడం.

**రాజ్యాంగ అమలు :**

1949 నవంబర్ 26న రాజ్యాంగం రాజ్యాంగ సభచే ఆమోదం పొందినా 1950 జనవరి 26 నుంచి అమలులోనికి వచ్చింది. ప్రతి సంవత్సరం జనవరి 26ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

## హక్కులు

భారత రాజ్యాంగం తన పౌరులకు సామాజిక ఆర్థిక రాజకీయ హక్కులతో పాటు కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది.

అవి.
1. సమానత్వపు హక్కు
2. స్వాతంత్ర్యపు హక్కు
3. పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు
5. విద్యా సాంస్కృతిక హక్కు
6. రాజ్యాంగ పరిహార హక్కు

**ఎన్నికలు :**

ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల వ్యవస్థ సర్వ సాధారణం. ప్రజలు తమ ప్రతినిధులను ఓటు హక్కు ద్వారా ఎంపిక చేసుకునే విధానాన్ని ఎన్నికలు అంటారు.




**ఎన్నికల సంఘం :**

ఒకానొక జిల్లాకు లేదా రాష్ట్రానికి లేదా దేశానికి లేదా ప్రాంతానికి ఎన్నికలు నిర్వహించే స్వతంత్ర్య వ్యవస్థను ఎన్నికలు సంఘం అంటారు.

**సార్వజనీన ఓటు హక్కు :**

జాతి, కుల, మత, వర్గ, లింగ, ప్రాంత భేదం లేకుండా భారతదేశంలో జన్మించిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికీ ఓటు వేసే హక్కు కల్పించడాన్ని సార్వజనీన ఓటు హక్కు అంటారు.



**ఉచిత నిర్బంధ విద్యాహక్కు :**

6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలకు 1 నుండి 8వ తరగతి వరకు ఉచితంగా, నిర్బంధంగా విద్యను పొందే హక్కును కలిగియున్నారు.

## వివిధ రకాల ఎన్నికలు

**సాధారణ ఎన్నికలు :**

రాష్ట్రాల శాసనసభలకు గాని, లేదా కేంద్ర లోక్‌సభ రాజ్యసభలకు గాని నిర్ణీత సమయంలో అనగా ప్రతి 5 సంవత్సరాలకు జరిగే ఎన్నికలను "సాధారణ ఎన్నికలు" అంటారు.

**ఉప ఎన్నికలు :**

ఏదైనా ఒక నియోజకవర్గంలో సభ్యుడు రాజీనామా చేయడం వలనగానీ, సభ్యుడు మరణించడం వలనగానీ ఆ నియోజకవర్గానికి జరిగే ఎన్నికలను "ఉప ఎన్నికలు" అందురు.

**మధ్యంతర ఎన్నికలు :**

రెండు సాధారణ ఎన్నికల మధ్యలో వచ్చే ఎన్నికలను "మధ్యంతర ఎన్నికలు" అంటారు.

**ప్రత్యక్ష ఎన్నికలు :**

ప్రజలు ప్రత్యక్షంగా ఓటింగు ప్రక్రియలో పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకునే ఎన్నికలను "ప్రత్యక్ష ఎన్నికలు" అంటారు. ఉదా: కేంద్ర రాష్ట్రాల శాసనసభ్యుల ఎన్నిక.

**పరోక్ష ఎన్నికలు :**

ప్రజలు ప్రత్యక్షంగా ఓటింగులో పాల్గొనకుండా తమ ప్రతినిధుల ద్వారా సభ్యులను ఎన్నుకునే విధానాన్ని "పరోక్ష ఎన్నికలు" అంటారు. ఉదా: రాష్ట్రాల శాసన మండలి, కేంద్రంలో రాజ్యసభ సభ్యుల ఎన్నిక, రాష్ట్రపతి ఎన్నిక.

**కృత్యం - 1**

1. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను రాయండి?
2. సార్వత్రిక వయోజన ఓటు హక్కు అనగానేమి?
3. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు జాబితాను రాయండి?
4. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అవసరం ఏమిటి?

# 10 పార్లమెంట్ - కేంద్ర ప్రభుత్వం, చట్టము

ఆశించిన ఫలితాలు ...

- భారత పార్లమెంటు నిర్మాణాన్ని తెలుపుతారు.
- వివిధ స్థాయిలలో చట్టాలను చేయడంలో ఎవరు పాల్గొంటారో తెలుపుతారు.

## కృత్యం - 1

1. మీ ప్రాంతపు పార్లమెంట్ సభ్యుని (ఎం.పి.) పేరు ఏమిటి?
2. మీ ప్రాంత శాసనసభ్యుని (ఎం.ఎల్.ఎ.) పేరు చెప్పండి?

## భారత పార్లమెంట్



లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతిలను కలిపి "పార్లమెంట్" అందురు.

**భారత పార్లమెంట్**

**రాష్ట్రపతి**

పోటీ చేయడానికి కనీస వయస్సు 35 సం॥లు. ఇతనిని అన్ని రాష్ట్రాల శాసనసభ్యులు, లోక్‌సభ మరియు రాజ్యసభలో ఎన్నికైన సభ్యులు ఎన్నుకుంటారు.
పదవీ కాలం 5 సం॥లు.

**లోక్‌సభ (దిగువ సభ)**

మొత్తం సభ్యులు 545. వీరిలో 543 సభ్యులను ప్రజలు ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకుంటారు. ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను రాష్ట్రపతి నియమిస్తారు. పోటీ చేయడానికి కనీస వయస్సు 25 సం॥లు.
పదవీ కాలం 5 సం॥లు

**రాజ్యసభ (ఎగువ సభ)**

మొత్తం సభ్యులు 250. వీరిలో 238 సభ్యులను వివిధ రాష్ట్రాల శాసన సభ్యులు పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకుంటారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన 12 మందిని రాష్ట్రపతి నియమిస్తారు. పోటీ చేయడానికి కనీస వయస్సు 30 సం॥లు. రాజ్యసభ శాశ్వతసభ. కానీ సభ్యుని పదవీకాలం 6 సం॥లు

## కృత్యం - 2

1. లోక్‌సభ, రాజ్యసభల మధ్య తేడాలను రాయండి?

2. రాష్ట్రపతి ఎన్నికలో ఎవరు పాల్గొంటారు?




## కృత్యం - 3

1. కేంద్ర శాసన నిర్మాణ శాఖలో ఎవరెవరు భాగము? దాని ప్రధాన విధి ఏమిటి?

2. కేంద్ర కార్యనిర్వహణ శాఖలో ఎవరెవరు భాగము?

## చట్టం - వివరణ

ప్రజల స్వేచ్ఛాయుత జీవితానికి ఉన్న ప్రతి బంధకాలను తొలగించడానికి వారికి భద్రత కల్పించడానికి వారికి భద్రత కల్పించడానికి న్యాయస్థానాలు తయారుచేసే నిబంధనల చట్రాన్ని "చట్టం" అంటారు.




## న్యాయస్థానాలు



భారత దేశ సుప్రీంకోర్టు

- సుప్రీంకోర్టు
  - హైకోర్టు
    - అధీన కోర్టులు
      - సెషన్సు కోర్టు — జిల్లా స్థాయిలో క్రిమినల్ కేసులు
        - అసిస్టెంట్ జడ్జి / జుడీషియల్ మేజిస్ట్రేట్ (డివిజనల్ స్థాయిలో క్రిమినల్ కేసులు)
      - జిల్లా కోర్టు — జిల్లా స్థాయిలో సివిల్ కేసులు
        - జూనియర్ సివిల్ జడ్జి (డివిజనల్ స్థాయిలో సివిల్ కేసులు)

డివిజనల్ స్థాయి కోర్టులు

## కృత్యం - 3

1. చట్టము అనగానేమి?

2. భారతదేశంలో అత్యున్నత కోర్టు?

# 11 పేదరికం - అవగాహన

ఆశించిన ఫలితాలు ...
- పేదరికాన్ని నిర్వచిస్తారు.
- పేదరికాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసిస్తారు.

## కృత్యం - 1

**ఈ క్రింది చిత్రాన్ని చూసి ఏమి గమనించారో తెలపండి.**



మధ్యాహ్న భోజన పథకం గురించి మీకేమి తెలియునో రాయండి.

## కృత్యం - 2

**ఈ క్రింది చిత్రాన్ని చూసి ఏమి గమనించారో తెలపండి.**



ప్రజా పంపిణీ వ్యవస్థ (చౌక ధరల దుకాణం - రేషన్ షాపు) గురించి మీకు తెలిసినది వ్రాయండి.

## పేదరికం

సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహ వసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని "పేదరికం" అంటారు. పేదరికంతో బాధ పడుతున్న వారిని పేదలు అంటారు.

## శరీర పదార్ధ సూచిక (BMI)

ఒక వ్యక్తి పోషకాహార లోపానికి గురి అయినది లేనిదీ తెలుసుకోవడానికి ఉపయోగించే కొలమానం శరీర పదార్ధ సూచిక. ఒక వ్యక్తి బరువును ఎత్తు వర్గంతో భావించి ఫలితం 18.5 కంటే తక్కువ వుంటే అతను పోషకాహార లోపానికి గురి అయినట్టు. ఫలితం 25 కంటే ఎక్కువ వుంటే అతనికి ఊబకాయం ఉన్నట్టు నిర్ధారిస్తారు. ఈ నియమం పిల్లలకు వర్తించదు.



## పేదరిక నిర్మూలనా పథకాలు

### మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MNREGA)

నైపుణ్యం అవసరం లేని శారీరక శ్రమ చేయడానికి సిద్ధంగా ఉండి, పని అడిగిన పెద్దవాళ్ళ (18) కు ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక కుటుంబానికి ఒక సంవత్సరకాలంలో కనీసం 100 రోజులు ఉపాధి కల్పించే చట్టం ఇది.




### ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)

చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులు సరఫరా చేయడాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ అంటారు. (తక్కువ ధరలకే)




## కృత్యం - 3

1. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను రాయండి?

# 12 లౌకితత్వం - అవగాహన

ఆశించిన ఫలితాలు ...
- లౌకితత్వాన్ని వివరిస్తారు.
- మతసామరస్యాన్ని పెంపొందించుకుంటారు.

## కృత్యం - 1

1. మీకు తెలిసిన కొన్ని మతాల పేర్లను చెప్పండి?
2. మీకు తెలిసిన మత గ్రంథాల పేర్లను చెప్పండి?
3. భారతదేశంలో గల మతాలు ఏవి?

| మతము | పూజించే దేవతలు | మత గ్రంథాలు |
|---|---|---|
| **1. హిందూ మతం** | ప్రకృతి శక్తులు, రాముడు, శివుడు | వేదాలు, రామాయణం, మహాభారతం |
| **2. క్రైస్తవ మతం** | ఏసుక్రీస్తు | బైబిల్ |
| **3. ఇస్లాం మతం** | అల్లా | ఖురాన్ |
| **4. బౌద్ధ మతం** | బుద్ధుడు | త్రిపీటకాలు |
| **5. జైన మతం** | మహావీరుడు | త్రిరత్నాలు |

పై మతాలే కాకుండా అనేక ఇతర మతాలు భారతదేశంలో కలవు.

## లౌకితత్వం

ఎన్ని మతాలున్నా రాజ్య మతం లేకపోవడమే "లౌకితత్వం". అనగా ప్రభుత్వం లేదా రాజ్యం ఏ మతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని మతాలను సమానంగా చూడటాన్ని "లౌకితత్వం" అందురు. భారతదేశం ఏ మతానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వదు. కావున భారతదేశాన్ని "లౌకిక రాజ్యం" అందురు. లౌకిక రాజ్యం అనగా మత ప్రమేయం లేని రాజ్యమేగాని మతం లేని రాజ్యం కాదు.



మత సామరస్యాన్ని తెలుపు చిత్రం

### కృత్యం - 2

1. లౌకిక రాజ్యం అనగానేమి?

2. భారతదేశాన్ని "లౌకిక రాజ్యం" గా ఎందుకు పిలుస్తారు?

# 13 ఆధునిక కాలంలో కళలు - కళాకారులు

ఆశించిన ఫలితాలు ...
- వివిధ కళలను గురించి వివరిస్తారు.
- కళాకారుల ప్రతిభను ప్రశంసిస్తారు.

## కృత్యం - 1

1. మీకు తెలిసిన కొన్ని కళారూపాల పేర్లను రాయండి?
2. మీ ప్రాంతంలో ఎక్కువగా ప్రదర్శించిన కళారూపం ఏది?
3. మీకు ఇష్టమైన సినిమా పేర్లను రాయండి?

ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి గ్రామానికి చెందిన ఒక నృత్య నాటకం. ఇందులో పాత్రలన్నింటిని పురుషులే అభినయిస్తారు. ఇది పురాణాలకు సంబంధించిన కథాంశాలతో కూడినది.

**కూచిపూడి (ఆంధ్రప్రదేశ్)**





**బుర్రకథ**

బుర్రకథ అనేది ఆంధ్రప్రదేశ్‌లో కథ చెప్పే కళారూపం. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో దీనిని జంగమ కథ అంటారు. తెలంగాణాలో తరువాత తంబూర కథ, రాయలసీమలో తందాన కథ అంటారు.

సంచార కళాకారులు తెర వెనుక నుంచి ప్రదర్శించే తోలు బొమ్మలాట ఇది. తోలు బొమ్మలను జంతు చర్మంతో తయారు చేసి వివిధ ఆకారాలతో కత్తిరిస్తారు. తోలు బొమ్మలు మెడ, భుజం, మోచేయి, తుంటి, మోకాలు వద్ద అతుకులతో ఉంటాయి. వీటిని కట్టె పుల్లలతో కదిలేటట్లు చేస్తారు.

**తోలుబొమ్మలాట**





**ధింసా ( అరుకు )**

విశాఖపట్టణం జిల్లాలోని అరకులోయలో ఉండి గిరిజనులు ప్రదర్శించే నాట్యమే థింసా నృత్యం. పెళ్ళిళ్ళు పండుగల సమయంలో ఈ సమూహాలు ఊరూరా తిరుగుతూ థింసా నృత్యం చేస్తారు



గుసాడి నృత్యం

భరతనాట్యం (తమిళనాడు)





యక్షగానం

లంబాడి



## కళాకారులు

| కళారూపం | కళాకారులు |
|---|---|
| కూచిపూడి | యామిని కృష్ణమూర్తి, వేంపటి చినసత్యం |
| భరతనాట్యం | బిర్జు మహారాజ్, మృణాళిని సారాభాయ్ |

## కృత్యం - 2

1. మీ ఉపాధ్యాయుని సహాయంతో ఒక కళారూపం గురించి రాయండి?
2. కళారూపాలు వలన ఉపయోగాలు రాయండి?
3. సామాజిక చైతన్యం తీసుకు రావడంలో కళారూపాల పాత్రను రాయండి?

# 14 విపత్తులు - నిర్వహణ

ఆశించిన ఫలితాలు ...
- విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు.
- వివిధ రకాలైన విపత్తులను, వైపరీత్యాలను గురించి తెలుపుతారు.

**కృత్యం - 1**

1. అధిక ప్రాణ, ఆస్థి నష్టం జరిగే సంఘటనలను చెప్పండి?

## విపత్తులు

అధిక ప్రాణ, ఆస్థి నష్టం కలిగించే సంఘటనలను "విపత్తులు" అందురు.

**విపత్తులు - రకాలు**

- **ప్రకృతి విపత్తులు**
  - భూకంపాలు,
  - తుఫానులు,
  - వరదలు,
  - కరువు,
  - సునామి,
  - కొండచరియలు విరిపడటం
- **మానవ నిర్మిత విపత్తులు**
  - రోడ్డు ప్రమాదాలు,
  - రైలు ప్రమాదాలు,
  - విమాన ప్రమాదాలు,
  - అగ్ని ప్రమాదాలు,
  - పారిశ్రామిక ప్రమాదాలు




## విపత్తుల నిర్వహణ

విపత్తులపై నియంత్రణ సాధించడం, విపత్తుల ప్రభావాన్ని నివారించడానికి, తగ్గించడానికి లేదా వాటి నుండి కోలుకోవడానికి దోహదం చేసే విధానాలను అందించే దానిని "విపత్తులు నిర్వహణ" అంటారు.

## విపత్తులు సమయంలో ఏం చేయాలి?

- ప్రభుత్వం ఇచ్చిన సూచనలను పాటించాలి.
- అవసరమయ్యే సరుకులను తమతో పాటు తీసుకువెళ్లాలి.
- వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా మిగతా కుటుంబసభ్యులను, ఇరుగు పొరుగు వారిని అప్రమత్తం చేయాలి.
- విపత్తు నిర్వహణ బృందానికి సహకరించాలి.
- వృద్ధులకు, చిన్న పిల్లలకు, మహిళలకు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సహకరించాలి.
- ఆత్రుతకు గురి కాకూడదు.

## విపత్తులకు ముందు ఏం చేయాలి?

విలువైన వస్తువులు, పత్రాలు, అత్యవసర మందులు, కొన్ని ఆహార పదార్థాలతో "అత్యవసర కిట్" ను తయారు చేసుకొని ఉంచుకోవాలి.

**కృత్యం - 1**

1. మానవ నిర్మిత విపత్తులు కొన్నింటిని రాయండి?

2. విపత్తుల సమయంలో పాటించవలసిన నియమాలను రాయండి?

3. అత్యవసర కిట్‌లో వేటిని ఉంచుకోవాలి?

## పటాలు - ప్రాక్టీస్ కోసం


ఆంధ్రప్రదేశ్
ఒడిశా
శ్రీకాకుళం
విజయనగరం
విశాఖపట్టణం
తూర్పు గోదావరి
పశ్చిమ గోదావరి
తెలంగాణ
కృష్ణా
గుంటూరు
ప్రకాశం
కర్నూలు
బంగాళాఖాతం
అనంతపురము
కడప
నెల్లూరు
కర్ణాటక
చిత్తూరు
తమిళనాడు


100 km
60 mi
© d-maps.com

# భారత దేశం – రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వాటి రాజధానులు




| రాష్ట్రాలు | రాజధానులు | | |
|---|---|---|---|
| జమ్మూ కాశ్మీర్ | శ్రీనగర్, జమ్మూ | గోవా | పనాజి |
| హిమాచల్ ప్రదేశ్ | సిమ్లా | కర్ణాటక | బెంగుళూరు |
| పంజాబ్ | చండీఘర్ | ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాదు |
| హర్యానా | చండీఘర్ | తెలంగాణ | హైదరాబాదు |
| ఉత్తరాంచల్ | డెహ్రా డూన్ | తమిళ నాడు | చెన్నై |
| రాజస్థాన్ | జైపూర్ | కేరళ | తిరువనంత పురం |
| మధ్య ప్రదేశ్ | భోపాల్ | సిక్కిం | గాంగ్ టక్ |
| ఉత్తర ప్రదేశ్ | లక్నో | అరుణాచల్ ప్రదేశ్ | ఈటానగర్ |
| బీహార్ | పాట్నా | అస్సాం | దిస్ పూర్ |
| జార్ఖండ్ | రాంచి | మేఘాలయా | షిల్లాంగ్ |
| పశ్చిమ బెంగాల్ | కోల్ కతా | నాగాలాండ్ | కోహిమా |
| ఒరిస్సా | భువనేశ్వర్ | మణి పూర్ | ఇంఫాల్ |
| చత్తీస్ ఘర్ | రాయపూర్ | మిజోరాం | ఐజ్వాల్ |
| మహారాష్ట్ర | ముంబై | త్రిపుర | అగర్తల |
| | | గుజరాత్ | గాంధీ నగర్ |

**కేంద్ర పాలిత ప్రాంతాలు- రాజధానులు**

| | |
|---|---|
| ఢిల్లీ | - ఢిల్లీ |
| చండీఘర్ | - చండీఘర్ |
| అండమాన్ నికోబార్ | - పోర్ట్ బ్లెయిర్ |
| లక్షద్వీప్ | - కవరత్తి |
| దాద్రా, నాగర్ హవేలి | - సిల్వాసా |
| డామన్, డయ్యూ | - డామన్ |
| పాండిచ్చేరి, యానాం | - పాండిచ్చేరి |

# భారతదేశ అవుట్‌లైన్ పటం




ప్రపంచ పటము
ఆర్కిటిక్ మహా సముద్రము
66 1/2° ఉత్తర అక్షాంశము ఆర్కిటిక్ వలయం
23 1/2° ఉత్తర అక్షాంశము కర్కట రేఖ
0° అక్షాంశము భూమధ్య రేఖ
23 1/2° దక్షిణ అక్షాంశము మకర రేఖ
పసిఫిక్ మహా సముద్రము
అట్లాంటిక్ మహా సముద్రము
హిందూ మహా సముద్రము
దక్షిణ మహా సముద్రము
పసిఫిక్ మహా సముద్రము
రష్యా
చైనా
మంగోలియా
జపాన్
ఇండియా
శ్రీలంక
ఆస్ట్రేలియా
కెనడా
అమెరికా సంయుక్త రాష్ట్రాలు
అలాస్కా
బ్రెజిల్
పెరూ
లిబియా
నైజర్
డేవిస్ జలసంధి
K. SURESH - SRIKALAHASTI

ప్రపంచ అవుట్‌లైన్ పటం



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచారం

| | | | |
|---|---|---|---|
| 1. | దేశము | : | భారతదేశము |
| 2. | ప్రాంతం | : | దక్షిణ భారతం |
| 3. | అవతరణదినం | : | నవంబరు 1, 1956 (తొలిసారి ఏర్పడింది)<br>జూన్ 2, 2014 (రెండవసారి ఏర్పడింది) |
| 4. | రాజధాని | : | హైదరాబాద్ (విజయవాడ దగ్గర నూతన రాజధానిగా అమరావతి నిర్మాణంలో ఉంది) |
| 5. | జిల్లాల సంఖ్య | : | 13 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం). |
| 6. | రాష్ట్ర భాష | : | తెలుగు |
| 7. | శాసనసభ స్థానాల సంఖ్య | : | 175 |
| 8. | శాసనమండలి స్థానాల సంఖ్య | : | 58 |
| 9. | లోక్‌సభ స్థానాల సంఖ్య | : | 25 |
| 10. | రాజ్యసభ స్థానాల సంఖ్య | : | 11 |
| 11. | ముఖ్య నదులు | : | గోదావరి, కృష్ణ, తుంగభద్ర, పెన్నా, స్వర్ణముఖి మొ॥వి. |
| 12. | జిల్లాపరిషత్‌ల సంఖ్య | : | 13 |
| 13. | మండలాల సంఖ్య | : | 661 |
| 14. | మున్సిపల్ కార్పోరేషన్ల సంఖ్య | : | 13 |
| 15. | మున్సిపాలిటీల సంఖ్య | : | 73 |
| 16. | రెవెన్యూ డివిజన్ల సంఖ్య | : | 50 |
| 17. | గ్రామపంచాయితీల సంఖ్య | : | 1967 |
| 18. | మొత్తం జనాభా (2011) | : | 49,386,799 |
| 19. | పురుషులు | : | 24,738,068 |
| 20. | స్త్రీల సంఖ్య | : | 24,648,731 |
| 21. | లింగ నిష్పత్తి | : | 1000 : 996 |
| 22. | జనసాంద్రత | : | 308 |
| 23. | అక్షరాస్యత | : | 67.41% |
| 24. | పురుషుల అక్షరాస్యతారేటు | : | 74.88% |
| 25. | స్త్రీల అక్షరాస్యతారేటు | : | 59.15% |
| 26. | విస్తీర్ణం | : | 160,205 కి.మీ$^2$. |
| 27. | తీరరేఖ | : | 972 కి.మీ. |

# జాతీయ చిహ్నాలు



జాతీయ రాజ ముద్ర
నాలుగు ముఖాల సింహం



జాతీయ జెండా – త్రివర్ణ పతాకం

| | |
|---|---|
| 1 | Chaitra |
| 2 | Vaishakh |
| 3 | Jyaishtha |
| 4 | Ashadha |
| 5 | Shravana |
| 6 | Bhadrapad |
| 7 | Ashwin |
| 8 | Kartik |
| 9 | Margashirsha (Agrahayana) |
| 10 | Paush |
| 11 | Magh |
| 12 | Phalgun |

జాతీయ క్యాలెండర్
శక సంవత్సర క్యాలెండర్



జాతీయ పుష్పం - తామర



జాతీయ పండు మామిడి



జాతీయ వృక్షం – మర్రి చెట్టు



జాతీయ క్రీడ – హాకి



జాతీయ జంతువు – పెద్ద పులి



జాతీయ నది – గంగా నది




జాతీయ గీతం – జన గణ మన



జాతీయ పక్షి - నెమలి




జాతీయ గేయం - వందేమాతరం

# నోట్స్

# నోట్స్

# నోట్స్

# నోట్స్

# నోట్స్

# నోట్స్

# నోట్స్